



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 91 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా బుధవారం 11 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 91 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : Dr. B.R. AMBEDKAR KONASEMA DIST WED 11 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,Thadepalligudem,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## అవిశ్వాసం తేలేదాకా కుర్చీ ఎక్కను..

### స్పీకర్ ఓం బిర్లా సంచలన నిర్ణయం!

- లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు వ్యతిరేకంగా విపక్షాల అవిశ్వాస తీర్మానం నోటీసు
- ఈ విషయం తేలేదాకా విధులకు దూరంగా ఉంటానన్న ఓం బిర్లా
- ఇది తన నైతిక బాధ్యత అని, చర్చ జరగాల్సిందేనని స్పష్టం చేసిన స్పీకర్
- మార్చి 9న అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగే అవకాశం

- మిగతా2లో



## ఏపీకి మరో వందేభారత్...

### కేంద్రాన్ని కోరిన సీఎం చంద్రబాబు

- ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీ రైల్వే ప్రాజెక్టులపై సమగ్ర వినతిపత్రం అందజేత
- బెంగళూరు-చెన్నై హైస్పీడ్ రైలును తిరుపతితో కలపాలని విజ్ఞప్తి
- దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏప్రిల్ 1 నుంచి ప్రారంభించాలని కోరిక
- విజయవాడ-బెంగళూరు మధ్య తిరుపతి మీదుగా వందేభారత్ ఏర్పాటుకు వినతి





పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలో రైల్వే వ్యవస్థను సమూలంగా బలోపేతం చేసే లక్ష్యంతో పలు కీలక ప్రాజెక్టులు, కొత్త సర్వీసులు, మౌలిక వసతుల కల్పనపై ఆయనతో చర్చించారు. ఈ మేరకు సమగ్రమైన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. విజయవాడ-బెంగళూరు మధ్య తిరుపతి మీదుగా వెళ్లేలా వందేభారత్ రైలును కేటాయించాలని కోరారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు హైస్పీడ్ రైల్ కారిడార్లను ఏపీని తాకుతూ ప్రకటించడంపై చంద్రబాబు కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. ఇదే సమయంలో, బెంగళూరు-చెన్నై హైస్పీడ్ రైలు మార్గాన్ని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తిరుపతికి అనుసంధానం చేయాలని ప్రత్యేకంగా కోరారు. విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలను వచ్చే ఏప్రిల్ 1వ తేదీ నుంచే ప్రారంభించేలా తక్షణమే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

- మిగతా2లో



## "హలో ఇండియా" అంటూ జగన్ మరో ట్వీట్

- శ్రీశైలంలో శివభక్తులపై లాఠీచార్జ్ చేశారన్న జగన్
- ఆలయాల నిర్వహణలో టీడీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శ
- తిరుపతి, సింహాచలం ఘటనలను ప్రస్తావించిన వైసీపీ అధినేత
- ప్రచారానికే తప్ప ప్రభుత్వానికి బాధ్యత లేదని ఆరోపణ
- చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారంటూ ప్రశ్నించిన జగన్

పెన్ పవర్ డెస్క్: శ్రీశైలంలో శివమాల ధరించిన భక్తులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారంటూ వైసీపీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వ పాలనలో ఆలయాలకు వెళ్లే భక్తులకు భద్రత కరువైందని, భక్తితో యాత్రలు చేసేవారు నేడు భయంతో ఆలయాలకు వెళ్లాల్సిన దారుణ పరిస్థితులు నెలకొన్నాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వ ఘోర వైఫల్యాల వల్లే పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం అవుతున్నాయని మండిపడ్డారు. ఈ మేరకు "హలో ఇండియా" అంటూ ట్వీట్ చేశారు. "శ్రీశైలం ఆలయంలో శివమాల ధరించిన భక్తులపై పోలీసుల లాఠీఛార్జ్ ప్రభుత్వ యంత్రాంగ వైఫల్యానికి పరాకాష్ఠ. ఏటా మహాశివరాత్రికి పాదయాత్రగా వచ్చే భక్తుల సౌకర్యార్థం ఇచ్చే సమయాన్ని ఏడు రోజులకు కుదించారు. దీనివల్ల భక్తులు భారీగా తరలివస్తారని తెలిసినా, అధికారులు కనీస ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారు. తాగునీరు, క్యూలైన్ల నిర్వహణ,

- మిగతా2లో



## కాంగ్రెస్ నేతలపై రూ. 500 కోట్లకు పరువునష్టం దావా వేసిన అసోం సీఎం

- హిమంత, ఆయన కుటుంబం 12 వందల ఎకరాల భూమిని ఆక్రమించారన్న కాంగ్రెస్ నేతలు
- తన పరువుకు భంగం కలిగించే ఆరోపణలు చేశారన్న హిమంత
- జితేంద్ర సింగ్, భూపేంద్ర సింగ్ బఘేల్, గౌరవ్ గొగోయ్ లపై దావా వేశానన్న సీఎం

- మిగతా2లో

## లిబియా తీరంలో వలసదారుల పడవ మునక..

## 53 మంది మృతి



- లిబియా తీరంలో రబ్బరు బోటు బోల్తా
- 55 మంది వలసదారులలో 53 మంది మృతి
- మృతుల్లో ఇద్దరు పసిపిల్లలు కూడా ఉన్నట్లు వెల్లడి
- ఈ ఏడాది మధ్యధరా సముద్రంలో 500 మంది మరణించినట్లు ఐఓఎం అంచనా
- లిబియాలో నెలకొన్న అరాచకమే కారణమంటున్న నిపుణులు

- మిగతా2లో




## వరల్డ్ బ్యాంక్ ర్యాంకింగ్స్ లో భారత్ పైపైకి!

- గత ఐదేళ్లలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో 79 స్థానాలు మెరుగు
- పార్లమెంటులో వెల్లడించిన కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద
- 'డూయింగ్ బిజినెస్' బదులు వరల్డ్ బ్యాంక్ కొత్త 'బీ-రెడీ' అసెస్‌మెంట్
- 2026 నివేదికలో భారత్‌కు చోటు కల్పించనున్నట్లు వెల్లడి
- సంస్కరణల ద్వారా 47,000కు పైగా నిబంధనల భారం తగ్గింపు


- మిగతా2లో

## విశాఖ వాసులకు గుడ్ న్యూస్..

## మెట్రో రైలు ప్రాజెక్టుకు పచ్చజెండా

- విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం
- సీఎం చంద్రబాబుతో భేటీలో స్పష్టం చేసిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్
- పెరుగుతున్న ట్రాఫిక్, భవిష్యత్ అవసరాల దృష్ట్యా ప్రభుత్వ ప్రతిపాదన

- మిగతా2లో





## చంద్రబాబు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారు

- తిరుమల లడ్డూపై సిట్ రిపోర్ట్ పై చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న భూమన
- స్వాములను భయపెట్టి లేఖలు రాయిస్తున్నారని మండిపాటు
- రెడ్ బుక్ పాలన పెద్ద జీయర్ స్వామి వరకు వెళ్లిందని విమర్శ

- మిగతా2లో

## వాటర్ మార్క్ తప్పనిసరిగా వేయాలి...

### ఏఐ కంటెంట్‌పై కేంద్రం సంచలన ఉత్తర్వులు

- ఏఐ' కంటెంట్ దుర్వినియోగంపై సోషల్ మీడియాకు కేంద్రం కీలక ఆదేశాలు
- చట్టవిరుద్ధమైన అంశాలను నిరోధించడానికి ఆటోమేటెడ్ సాధనాలు ఉండాలన్న కేంద్రం
- ఏఐ జనరేటెడ్ కంటెంట్‌కు లేబుల్ వేయాలని ఆదేశం
- దుర్వినియోగం చేస్తే పడే పెనాల్టీలు, శిక్షల గురించి అవగాహన కల్పించాలన్న కేంద్రం

- మిగతా2లో





## తిరుమల కల్తీ లడ్డూ కేసులో కీలక మలుపు..


## రూ. 234 కోట్ల హవాలా.. రంగంలోకి దిగిన ఈడీ

- దేశ వ్యాప్తంగా కలకలం రేపుతున్న తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం
- సిట్ నివేదికతో రంగంలోకి దిగిన ఈడీ
- మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద అధికారికంగా విచారణ ప్రారంభం

- మిగతా2లో



పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా





# శ్రీ వీరేశ్వరస్వామి దేవాలయం

## ఏలూరు జిల్లా, పోలవరం మండలం, పట్టిసం





శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం భారతదేశంలోని శైవక్షేత్రం. ఇది ఏలూరు జిల్లాలోని గోదావరి మధ్యనున్న పట్టిసీమలో చిన్న లంక మాదిరి ప్రదేశంలో శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం ప్రకృతితో సుందరంగా ఉంటుంది. ఇక్కడ మహాశివరాత్రికి బ్రహ్మాండమైన ఉత్సవాలు ఐదు రోజుల పాటు జరుగుతాయి. ఈ తీర్థం లేదా తిరునాళ్ళకు లక్షలాదిగా భక్తులు తరలి వస్తుంటారు. ఇక్కడ వెలసిన వీరభద్రస్వామి ఆలయం, భావనారాయణ స్వామి ఆలయాలు అత్యంత చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగి, ముఖ్యంగా శివరాత్రి సమయంలో వేలాది మంది భక్తులతో తీర్థం(తిరునాళ్ళ) జరుగుతుంది. ఇది పంచకాశీ క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఇది దేవకూట పర్వతం అనే చిన్న కొండపై ఉంది. స్వయంభూ శివలింగం ఇక్కడ కొలువై ఉంది. ఈ లింగంపై శివుని చేతి గుర్తులు కనిపిస్తాయని చెబుతారు. శివరాత్రి, కార్తీక మాసంలో విశేష పూజలు జరుగుతాయి. జాతర సమయంలో భక్తులు గోదావరిలో స్నానమాచరించి, వీరభద్రస్వామిని దర్శించుకుంటారు. చారిత్రక నేపథ్యంలో ఈ ఆలయ నిర్మాణం 12వ శతాబ్దంలో రెడ్డి రాజుల కాలంలో జరిగిందని చారిత్రక ఆధారాలు ఉన్నాయి. పూర్వం దక్ష ప్రజాపతి తాను చేస్తోన్న యజ్ఞానికి తన అల్లుడైన శివుడిని ఆహ్వానించకుండా అవమాన పరుస్తాడు. ఆ విషయమై తండ్రిని నిలదీసిన పార్వతీదేవి, తిరిగి శివుడి దగ్గరికి వెళ్లలేక అగ్నికి తన శరీరాన్ని ఆహుతి చేస్తుంది. దాంతో ఉగ్రుడైన రుద్రుడు వీరభద్రుడిని సృష్టించి, దక్షుడి తల నరకమని ఆజ్ఞాపిస్తాడు. శివుడి ఆదేశం మేరకు దక్షుడి యజ్ఞ వాటికపై వీరభద్రుడు విరుచుకుపడతాడు. తన ఆయుధమైన 'పట్టసం' (పొడవైన వంకీ కత్తి)తో దక్షుడి తల నరికి దానిని గోదావరిలో కడిగాడు. ఈ కారణంగానే ఈ ప్రాంతాన్ని పట్టసమని, పట్టిసీమని, పట్టసాచల క్షేత్రమని పిలుస్తుంటారు. శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కొలువుదీరిన ఈ దివ్య క్షేత్రానికి, శ్రీ భూ నీలా సమేత భావనారాయణస్వామి క్షేత్ర పాలకుడు. కనకదుర్గ అమ్మవారు, శ్రీ మహిషాసుర మర్ధిని అమ్మవారు ఇక్కడ గ్రామదేవతలుగా దర్శనమిస్తారు. ఇక అనిస్త్రీ, పునిస్త్రీ అనే దేవతలు సంతానాన్ని ప్రసాదించే దేవతలుగా ఇక్కడ పూజలందుకుంటూ వుంటారు. దక్షుడి తల నరికిన వీరభద్రుడు ఆవేశం చల్లారక 'దేవకూట పర్వతం' పై ప్రళయతాండవం చేయసాగాడు. ఆ సమయంలో ఆయన త్రిశూలం నేలకి గుచ్చుకోవడంతో, ఆ గుండం నుంచి 'భద్రకాళి' ఆవిర్భవించింది. దక్షుడి తల నరకడానికి ముందే వీరభద్రుడిని నిలువరించడానికి భావనారాయణ స్వామి చక్రాయుధాన్ని ప్రయోగించాడు. అయితే ఆయన ఆ చక్రాన్ని నోట కరుచుకుని నమిలి మింగేశాడు. దాంతో ఈ స్వామిని శ్రీ భావనారాయణుడు సహస్ర కమలాలతో పూజించి శాంతింపజేయడానికి ప్రయత్నించాడు. అయితే ప్రతిసారి ఒక కమలం తక్కువ అవుతూ ఉండటంతో, తన వామ నేత్రాన్ని ఒక కమలంగా భావించి సమర్పించాడట. ఈ సందర్భంలోనే భావనారాయణుడికి వీరభద్రుడు తిరిగి చక్రాయుధాన్ని ఇచ్చినట్టు స్థలపురాణం చెబుతోంది. వీరభద్ర భద్రలాళీస్వరూప భీకరరౌద్ర నాట్యాన్ని ఆపడానికి దేవతలకోరిక మీద అక్కడకు వచ్చిన అగస్త్యమహర్షి వీరభద్రుడిని వెనుక నుండి గట్టిగా పట్టుకున్నాడు. అప్పుడు వీరభద్రుడి ఆవేశం చల్లారి లింగరూపంలో దేవకూట పర్వతం మీద భద్రకాళీమాతతో వెలిసాడు. ఇక్కడ వెలసిన వీరభద్రుడిని వీరేశ్వరుడిగా ఆరాధించి భద్రకాళితో ఆ స్వామి వివాహం జరిపించాడు అగస్త్యుడు. అలాగే శ్రీ భూ నీలా సమేత భావనారాయణ స్వామికి కూడా వివాహం జరిపించాడు. ఈ సమయంలోనే అగస్త్యుడు శ్రీ వీరేశ్వరస్వామిని భక్తితో ఆలింగనం చేసుకున్నాడు. శివలింగంపై ఇప్పటికీ అగస్త్యుడి చేతిగుర్తులు కనిపిస్తుంటాయని అంటారు. శ్రీరాముడి అనుగ్రహం కోసం జాంబవంతుడు ఈ పర్వతంపైనే తపస్సు చేశాడని ప్రతీతి. పరశురాముడు కూడా వీరేశ్వరుడిని దర్శించుకునే మోక్షాన్ని పొందాడని తెలుస్తోంది.

గంటా ప్రసాద్, రిపోర్టర్.

### మహా శివరాత్రి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు..

# సామాన్య భక్తులకు ప్రాధాన్యం




**కాకినాడ, పెన్ పవర్,ఫిబ్రవరి 10:** జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాల్లో మహా శివరాత్రి సందర్భంగా సామాన్య భక్తులకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ పటిష్ట ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. ఈ నెల 13 నుంచి 18 వరకు పిఠాపురం, సామర్లకోట సహా ఇతర ప్రాంతాల్లో ఉత్సవాల ఏర్పాట్లపై ఎస్పీ బిందు మాధవ్‌తో కలిసి కలెక్టరేట్‌లో పాత్రికేయులతో సమావేశమయ్యారు. పిఠాపురం శ్రీ కుక్కుటేశ్వర స్వామి ఆలయం, సామర్లకోట శ్రీ కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయాలకు లక్షలాది భక్తులు వచ్చే అవకాశ ముందని పేర్కొంటూ, క్యూ లైన్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, రవాణా ఏర్పాట్లు సమన్వయంతోచేపడుతున్నామని చెప్పారు. పుణ్యస్నానాల కోసం పాదగయ పుష్కరిణికి ఏలేరు నుంచి నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. లింగో ద్భవ పూజ సమయంలో అంతరాలయంలో దర్శనాలు రద్దు చేసి సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇస్తామని, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల మధ్యే వీఐపి దర్శనాలు కల్పిస్తామని వెల్లడించారు. ప్రత్యేక దర్శన పాసులు జారీ చేయబోమని స్పష్టం చేశారు. ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ భక్తుల రద్దీని నియంత్రించేందుకు అదనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు. డ్రోన్లు, పీఏ సిస్టమ్స్ ద్వారా క్యూ లైన్ల క్రమబద్ధీకరణ చేపడతామని చెప్పారు. జిల్లాలో మరో 15 ఆలయాల్లోనూ బందోబస్తు పెంచుతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో టి. తిప్పేనాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.

### జొన్నాడ ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్లు

# నిర్మాణ పనులు వేగవంతం

- జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్




**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 10:** జొన్నాడ ఫ్లైఓవర్ వద్ద సర్వీస్ రోడ్లు నిర్మాణ పనులను ఈనెల 15 ప్రారంభించి మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ రామ కృష్ణను ఆదేశించారు. మంగళవారం స్థాని కలెక్టరేట్ నందు ఆర్డీవోలు జాతీయ రహదారుల అధికారులు , రెవెన్యూ అధికారులు, జొన్నాడ ఫ్లైఓవర్ గుత్తేదారులతో సమావేశం నిర్వహించి 216 ఈ భూ సేకరణ స్థితిగతులు డిపిఆర్లు రూపకల్పన జొన్నాడ ఫ్లైఓవర్ నిర్మాణ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జొన్నాడ ఫ్లైఓవర్ నిర్మాణ పనులకు సంబంధించి ఫ్లైయాష్ తో వంతెన ఇరువైపులా నింపే ప్రక్రియ సర్వీస్ రోడ్డు నిర్మాణాలు ఇతర నిర్మాణ పనులకు సంబంధించి టైం లైన్ గడువులను విధించారు. ఈ ప్రకారం వర్కులు జరగాలని గుత్తేదారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇప్పటికే ఫ్లైఓవర్ నిర్మాణ పనులలో ఎంతో జాప్యం జరిగిందని ఇకపై జాప్యాలకు తావు లేకుండా టైం లైన్ ప్రకారం నిర్మాణ పనులు పూర్తి నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఆదేశించారు. 216 ఈ రావులపాలెం నుండి అమలాపురం వరకు బైపాస్ నిర్మాణం కు సంబంధించి భూ సేకరణ స్థితిగతులను ఆయన రెవెన్యూ సిబ్బంది జాతీయ రహదారుల ఇంజనీర్లతో సమీక్షించారు.

మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు రవాణా జాతీయ రహదారులు విభాగం రూపొందించిన డిపిఆర్ స్థితిగతులపై ఆయన ఇంజనీర్లతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు కే మాధవి, పి శ్రీకర్, తాసిల్దార్లు చినబాబు, దివాకర్, రాంబాబు జాతీ య రహదారుల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నిక్కీ క్రాస్ తదితరులు పాల్గొన్నా రు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఆహార భద్రత చట్టం సక్రమంగా అమలు పర్చాలి

- రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యులు జక్కంపూడి కృష్ణకిరణ్

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 10:** ఆహార భద్రత చట్టం లక్ష్యాలు ప్రజల వరకు సమర్ధ వంతంగా చేరేలా అధికారులు జవాబుదారీ తను బాధ్యతాయుతంగా పని చేయాలని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యులు జక్కంపూడి కృష్ణకిరణ్ అధికారులకు పిలుపుని చ్చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు జక్కంపూడి కృష్ణ కిరణ్ ఆహార చట్టం అమలు విధివిధానాలపై ఈనెల 10,11 తేదీలలో పర్యటనకువెళ్లే ముందుగా జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రేషన్ సరఫరా, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం, అంగన్‌వాడీ పోష కాహార పథకాల అమలులో ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు. ప్రజలకు నాణ్యమైన ఆహారం అందేలా పర్యవేక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. జిల్లా స్థాయిలో సమన్వయంతో పనిచేస్తేనే ఆహార భద్రత చట్టం సక్రమంగా అమలవుతుందని పేర్కన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని రుచికరంగా, నాణ్య తతో అమలు చేయాలన్నారు. పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల లో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని తాజాగా వండి వడ్డించాలని సూచించారు. ఆహార భద్రత చట్టం అమల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. జిల్లా పౌరస రఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ మాట్లాడుతూ ఆహార కమిషన్ జాతీయ ఆహార భద్రత చట్టం అమలు తీరును పర్యవేక్షిస్తుందన్నారు. ఇందులో పబ్లిక్ డిస్ట్రి బ్యూషన్ సిస్టమ్ మధ్యాహ్న భోజనం, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్ మెంట్ సర్వీసెస్ అంగన్వాడీలు, సంక్షేమ హాస్టళ్ల ఆహార సరఫరా వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు ప్రధానంగా ఆహార నాణ్యత మెనూ ప్రకారం గుడ్డు లేదా కూరగాయలు అంద కపోవడం వంటి సమస్య లు ఉత్పన్నం కాకుండా అధికారులు అప్రమత్తంగా



వ్యవహరించాలన్నారు. పర్యవేక్షణ లోపాలకు తావు లేకుండా అధికారులు తనిఖీలు నిర్వహించాలని అంకిత భావంతో పనిచేసే సిబ్బందికి మాత్రమే బాధ్యతలను అప్పగించాలన్నారు. ఆహార పదార్థాలు సరఫరా చేసే ఏజెన్సీలు నాణ్యత కలిగిన సరుకులను సరఫరా చేసేలా అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలన్నారు రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జాతీయ ఆహార భద్రత చట్టం, 2013 మరియు కమిటీ విధివిధానాల అమలుపై జిల్లాలో తనిఖీలు నిర్వహి స్తున్నట్లు వెల్లడించారు. ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యం ప్రజా పంపిణీ వ్యవస్థ మధ్యాహ్న భోజన పథకం, ఐసీడీఎస్ ఆంగన్‌వాడీ సేవలు, ఇతర ఆహార భద్రత కార్యక్రమాల అమలు స్థితిని అంచనా వేస్తూ లోపాలను సరిదిద్దడం జరుగుతుందన్నారు. లక్షిత వర్గాల వారికి రేషన్ డిపోల ద్వారా నాణ్యమైన నిత్యవసర వస్తువులు అందించడంతో పాటు, అంగన్వాడి లలో పోషకాహారం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం వంటి అంశాలలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ పథక ఆశయ సాధన దిశగా అధికారులు చిత్తశుద్ధితో పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ పి శ్రీనివాస్ ఏ ఎస్ ఓ శరత్ , జిల్లా విద్యాశాఖ అధికారి పి నాగేశ్వరరావు, తూనికలు కొలతల నియం త్రణాధికారి విశ్వేశ్వరరావు ఐసిడిఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.


## తైక్వాండో క్రీడాకానికి ఘన సత్కారం.



**రౌతులపూడి పెన్ పవర్ ఫిబ్రవరి 10.** స్థానిక రౌతులపూడి గ్రామానికి చెందిన గొల్లు తిరుమల దుర్గాదేవి తైక్వాండో రాష్ట్ర స్థాయిలో ఆడి బంగారు పతకం గెలుపొందింది. ఈ సందర్భంగా రౌతులపూడి ఓం ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో సినీ నటుడు ఆర్ కార్తికేయ చేతుల మీదుగా చిన్నారిని దుసాలువా తో సత్కరించి, అభినందనలు తెలిపారు మరింత ఉన్నత స్థాయిలో ఆడి భారతదేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. చిన్నారికి విజయానికి సహాయ సహకారులుగా నిలిచిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. చిన్నప్పటి నుంచి క్రీడల వైపు అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్న చిన్నారి దుర్గాదేవి కు ఓం ఫౌండేషన్ సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకులు సుర్ల శ్రీనివాసు కోరుప్రోలు రమేష్ ,టీచర్ రాణి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో మంచినీటి కష్టాలకు పరిష్కారం...

- ట్యాంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు...




**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 10:** ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో తాగునీరు అందించేందుకు అధిక ప్రాధాన్యత నిస్తుందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు.

అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి గ్రామంలో త్రాగునీటి కోసం స్థానికులు పడుతున్న కష్టాలను చూసి స్పందించి ఆయన చొరవతో యుద్ధ ప్రాతిపదికన అధికారులు వాటర్ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాన్ని పూర్తిచేశారు. ఎమ్మెల్యే ఆనందరావు మంగళవారం ఆ ఓవర్ హెడ్ ట్యాంక్ ను ప్రారంభించి స్థానిక ప్రజలకు రక్షిత మంచినీరు అందించారు. మహిళల కళ్ళల్లో ఆనంద భాష్పాలు కనిపించాయి. త్రాగునీరు అందించిన ఎమ్మెల్యే ఆనందరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్కా రాజారత్న నాగవాణి కృష్ణ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ "లక్ష్మణ్ కుమార్"కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ



**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి, 10:** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఏ.ఐ.ఎం.ఎల్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న"కురుమేటి నాగ సూర్య లక్ష్మణ్ కుమార్" ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరు నుంచి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కి చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగం హెడ్ ప్రొఫెసర్ కె.గంగాధరరావు నేతృత్వంలోని " లక్ష్మణ్ కుమార్" సమర్పించిన "థీసిస్ శీర్షిక: ఆన్ ఎన్సెంబుల్ మోడల్ ఫర్ రిస్క్ ప్రిడిక్షన్ అండ్ డెసిషన్ మేకింగ్ ఇన్ హెల్త్ కేర్ డొమైన్" అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. "డా."లక్ష్మణ్ కుమార్ " భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య అధినేత, యూనివర్సిటీ ఛాన్సలర్ డా. ఎన్. శేషారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ . డా.ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్. ప్రో. ఎం.బి. శ్రీనివాస్. ప్రో. వైస్ ఛాన్సలర్. డా. ఎస్. రమాశ్రీ, డా. ఆదిరెడ్డి రమేష్, డా. రవి తంగజన్, రిజిస్ట్రార్ డా జి.సురేష్, విభాగాధిపతి. డా. మాగంటి వెంకటేష్ మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది "డా . కురుమేటి నాగ సూర్య లక్ష్మణ్ కుమార్" కి అభినందనలు తెలిపారు.

## ఆదిత్య యూనివర్శిటీలో ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్‌పై కార్యశాల ప్రారంభం



**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి, 10:** గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో నాలుగో సెమిస్టర్ విద్యార్థుల కోసం "ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్" పై వారం రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక కార్యశాల ఘనంగా ప్రారంభమైంది.ఈ శిక్షణా కార్యక్రమానికి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నుండి ఎం.ఎస్. ఆర్. జయశ్రీ రిసోర్స్ పర్సన్‌గా విచ్చేసి విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మొబైల్ అప్లికేషన్ల తయారీలో మెళకువలు నేర్చుకోవడం ద్వారా విద్యార్థులకు ప్రస్తుతం ఐటీ రంగంలో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు అని తెలిపారు.ఈ ప్రారంభ కార్యక్రమంలో యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏ. రమేష్ (ఇంజనీరింగ్ అండ్ సైన్స్), డాక్టర్ పుల్లెల ఎస్.వి.వి.ఎస్.ఆర్. కుమార్, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ జి.ఎస్.ఎన్. మూర్తి, మరియు ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ మిస్టర్ డి. వి. రవి కుమార్ పాల్గొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం థియరీకి పరిమితం కాకుండా, ఇటువంటి ప్రాక్టికల్ వర్క్‌షాప్‌ల ద్వారా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ నెల 9 నుండి విద్యుత్ శాఖ స్మార్ట్ మీటర్స్ పఖ్వాడా






**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 10:** ఆంధ్రప్రదేశ్ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీ ఈపీడీసీఎల్) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ సర్కిల్ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం విద్యుత్ మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల మేరకు ఈనెల 9 నుండి 23వ తేదీ వరకు స్మార్ట్ మీటర్స్ పఖ్వాడా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు విద్యుత్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు ఆధునిక సాంకేతిక సేవలు అందించడం, విద్యుత్ వినియోగంపై అవగాహన పెంపొందించడం, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల వినియోగాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. స్మార్ట్ మీటర్ల ద్వారా వినియోగదారులు ముందస్తుగా విద్యుత్ చెల్లింపులు చేసుకునే సౌకర్యం, రియల్ టైమ్‌లో విద్యుత్ వినియోగ వివరాలు తెలుసుకునే అవకాశం, ఖచ్చితమైన బిల్లింగ్ విధానం ఉంటుందన్నారు. తక్కువ బ్యాలెన్స్, అసాధారణ వినియోగంపై హెచ్చరికలు పొందే సదుపాయం కూడా లభిస్తుందని పేర్కొన్నారు. మొబైల్ యాప్ ద్వారా వినియోగ వివరాలు తెలుసుకోవడం, రీఛార్జ్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు. స్మార్ట్ మీటర్స్ పఖ్వాడా కార్యక్రమాల సందర్భంగా అవగాహన ప్రచారం వినియోగదారుల మొబైల్ ఫోన్లలో యాప్ ఇన్‌స్టాలేషన్ సహాయం, స్మార్ట్ మీటర్ల వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శనలు, సహాయక కేంద్రాల ఏర్పాటు, గ్రామ, మున్సిపల్ స్థాయిలో అవగాహన సమావేశాలు నిర్వహించబడతాయని తెలిపారు. జిల్లా పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని స్మార్ట్ మీటర్ల వినియోగంపై అవగాహన పెంపొందించు కోవాలని, స్మార్ట్ మీటర్ అమరిక సమయంలో విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఎస్ ఈ విజ్ఞప్తి చేశారు.

## జీవిత బీమా చెక్కు అందజేత




**కాట్రేనికోన పెన్ పవర్ ఫిబ్రవరి 10:** ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పి ఎం జె జె బి వై) పథకం ద్వారా వార్షిక ప్రీమియం కేవలం 436 రూపాయలు చెల్లించడం ద్వారా సహజ మరణం పొందిన ఖాతాదారునికి రెండు లక్షల రూపాయల జీవిత బీమా లభిస్తుందని కాట్రేనికోన స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ జి బి వి రమణ తెలిపారు. కాట్రేనికోన మండలం ఉప్పూడి గ్రామానికి చెందిన పెయ్యిల దుర్గా రావు ఇటీవల మరణించగా ఆయన భార్య భవానీ కి రెండు లక్షల రూపాయల బీమా చెక్కును శుక్రవారం మేనేజర్ అందించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ జీవిత బీమా, ప్రమాద బీమా పాలసీ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్ మహేష్ బాబు,స్టేట్ బ్యాంక్ సిబ్బంది, కియోస్క్ బ్యాంక్ ఆపరేటర్లు పెయ్యల సురేష్ బాబు, పాలెపు సత్యానందం , మల్లాది రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సాయిబాబా ఆలయం వార్షికోత్సవం వేడుక



**కాట్రేనికోన పెన్ పవర్ ఫిబ్రవరి 10:** కాట్రేనికోన మండల పరిధిలో దొంతికుర్రు గ్రామంలో వేంచేసి యున్న సాయిబాబా ఆలయం 26వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు.ఉదయం కాకడ హారతీ, పంచామృత అభిషేకం,మధ్యాహ్న హారతితో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన ఏర్పాటు చేశారు.ఈ పూజ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇన్వర్టర్ బ్యాటరీలు బహుకరణ



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 10:** అమలాపురం రూరల్ మండలం బండారులంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గర్భిణీలు, చిన్న పిల్లలకు వేసే వ్యాక్సిన్లు భద్రపరిచే ఐఎల్ఆర్ ఫ్రిజ్ నిర్వహణ కోసం ఇన్వర్టర్ బ్యాటరీలు అందించేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. చింతా అత్తిలింగం, ఆయన సోదరులు కలిసి రూ 20వేలు విలువచేసే రెండు ఇన్వర్టర్ బ్యాటరీలను పీహెచ్సీకి అందజేసి సేవాభావాన్ని చాటుకున్నారు. అదేవిధంగా లెప్రసీ పక్షోత్సవాల్లో భాగంగా అమలాపురం టౌన్ బ్యాంక్, గ్రామస్తుల సహకారంతో వ్యాధిగ్రస్తులకు దుప్పట్లు, టవల్స్, పండ్లు, నిత్యవసర సరుకులు అందజేసి మానవత్వాన్ని నిరూపించుకున్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు చేతుల మీదగా వీటిని అందజేశారు. తొలుత గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎం అండ్ హెచ్ ఓ భరతలక్ష్మి, గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత, శ్రీశైలం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు పిచ్చిక శ్యామ్, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, ఉప్పుగంటి భాస్కరరావు, చింతపట్ల గంగ సత్యనారాయణ, డాక్టర్ గౌతమి, పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లెల రూపురేఖలు మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**కొత్తపేట :పెన్ పవర్, ఫిబ్రవరి10;**గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పల్లెల రూపురేఖలు సమూలంగా మార్చేందుకు విశేషంగా కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడేలా నిరంతర చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు.

కొత్తపేట మండలంలోని పలు గ్రామాల్లో మొత్తం రూ.5 కోట్ల 37 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఏపీ బీసీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి పాల్గొన్నారు.

మొత్తం నిధుల్లో రూ.3 కోట్ల 57 లక్షలతో సీసీ రహదారులు, డ్రెయిన్లు తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టగా, రూ.1 కోటి 80 లక్షలతో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వెల్నెస్ సెంటర్లు, ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు.

వాడపాలెంలో రూ.35 లక్షలతో ఆర్ అండ్ బి రహదారి, సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలోని వాడపాలెం పెదపేట వద్ద రూ.55 లక్షల ఎమ్జీఎన్ఆర్జీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.

అలాగే కొత్తపేట శివారు బండారు పేటలో రూ.36 లక్షలతో గ్రామీణ ఆరోగ్య ఉప కేంద్రం, మందపల్లిలో మరో రూ.36 లక్షలతో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పలివెల గ్రామపంచాయతీ పరిధిలో రూ.75 లక్షలతో, గంటి గ్రామపంచాయతీలో రూ.30 లక్షల ఎమ్జీఎన్ఆర్జీఎస్ నిధులతో సీసీ రోడ్లు, డ్రైన్ల పనులు చేపట్టగా, గంటి గ్రామంలో రూ.36 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.అవిడిలో రూ.50 లక్షలతో రహదారి నిర్మాణం, బిల్లకుర్రులో రూ.70 లక్షలతో సీసీ రహదారి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించగా, వానపల్లిలో రూ.72 లక్షలతో రెండు విలేజ్ హెల్త్ క్లినిక్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.ఈ అభివృద్ధి పనుల ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు బలోపేతం కావడంతో పాటు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులోనూ గ్రామీణ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## బి సి సింహగర్జన మహాసభను విజయవంతం చేయాలి..

-పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బిసివై పార్టీ కన్వీనర్ గొంప శివకుమార్ యాదవ్.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, ఫిబ్రవరి 10:**ఈనెల 22 న విజయవాడ,గుంటూరు మధ్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న మైదానంలో నిర్వహించ తలపెట్టిన బి సి.సింహగర్జన మహాసభను విజయవంతం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గం బి.సి.వై పార్టీ కన్వీనర్ గొంప శివకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం నియోజకవర్గం కేంద్రమైన ప్రత్తిపాడులో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ వద్ద మంగళవారం భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీవై పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 22న నిర్వహించే బి సి సింహాగర్జన పోస్టర్ ను శివ కుమార్ యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం శివ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బీసీలపై జరుగుతున్న దాడులు, మోసపూరిత రాజకీయాలపై అవగాహన కల్పించారు. బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ నాయకత్వంలో నిర్వహించే ఈ మహాసభకు ప్రత్తిపాడు నియోజవర్గం నుండి వేలాది గా ప్రజలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రం అంతటా బీసీ సింహ గర్జన ప్రతిధ్వని వినిపించాల్సిందేనని బీసీవై పార్టీ శ్రేణులుకు, బీసీ నాయకులకు, బీసీ యువతకు, రైతులకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ నాయకులు సి రాయవరం మాజీ సర్పంచ్ దేవర శ్రీను, కోన గంగాధర్, ఈకార్యక్రమానికి సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కూడా మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చి అప్పలరాజు,మదినే నూకరాజు, ఎడ్ల వీరాస్వామి, గోనగాల వెంకటరమణ, రాజారావు, లక్ష్మీనారాయణ, మెల్లిపాక నాగబాబు తదితర తదితర సీమాంధ్ర సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త బంద్ ను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి10:**కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్లు ను రద్దు చేయాలని ఫిబ్రవరి 12 న దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మె ,బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు అక్కడ నుండి చెక్ పోస్ట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బంద్ ను జయప్రదం చేయాలని వర్తక సంఘాలకు ప్రత్తిపాడు విద్యాసంస్థలకు బంద్ నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ బ్రిటిష్ నాటి కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో మోడీ ప్రభుత్వం రద్దు చేయడాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నామన్నారు. గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల నుండి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల డిపార్ట్మెంటులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల వరకు నష్టదాయకంగా లేబర్ కోడ్లు ఉన్నాయని తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వం మోడీ తగిన మూల్యం చెల్లించవలసి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ ఫిబ్రవరి 12వ తారీఖున జరుగుతున్న సార్వత్రిక సమ్మె ,బంద్ ను ప్రత్తిపాడు మండల పరిసర ప్రాంతాల్లో కార్మికులు ,వ్యవసాయ కార్మికులు ,ప్రజలు పాల్గొని ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు నిట్ల శ్రీను ,శీరం సత్తిబాబు , గంజి కామేశ్వరరావు ,పి రాజు ,సుబ్బలక్ష్మి ,సత్యవతి,కె సతీష్ కుమార్, కె.శివ, ప్రసాద్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ స్టూడెంట్ అవార్డు అందుకున్న బాల ఇంద్రజాలికుడు రుషిత్



**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి 10:**డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలికి చెందిన వండర్ కిడ్, బాల ఇంద్రజాలికుడు బళ్ళ రుషిత్ మరో ప్రతిష్టాత్మక గౌరవాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. అమెరికాకు చెందిన సిర్డ్స్ సంస్థ తిరుపతి నిర్వాహకుడు ఎం. హేమ శేఖర్ ఆధ్వర్యంలో తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన "బ్యాక్ టు స్కూల్" కార్యక్రమంలో రుషిత్‌కు బెస్ట్ స్టూడెంట్ అవార్డు లభించింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ఐఐటీ ప్రొఫెసర్ శ్రీ టి. నర్సింగరావు మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ అనిమిని రవి నాయుడు రుషిత్‌కు అవార్డును అందజేశారు. అతి చిన్న వయసులోనే మ్యాజిక్ రంగంలో తన అసాధారణ ప్రతిభను చాటుకుంటూ, పలు ప్రపంచ రికార్డులను సృష్టించి గుర్తింపు పొందినందుకు ఈ అవార్డు ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.రుషిత్ తన మ్యాజిక్ కళను వినోదానికే కాకుండా, సమాజ చైతన్యం, సామాజిక సందేశాల ప్రచారానికి ఉపయోగిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నాడు. ఈ సందర్భంగా రుషిత్ గురువు మరియు తాత అయిన డాక్టర్ శ్యామ్ జాదూగర్ మాట్లాడుతూ, క్రమశిక్షణ, సాధన, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే రుషిత్ ఈ స్థాయికి చేరుకున్నాడని తెలిపారు.

## శృంగార వల్లభ స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



**పెద్దాపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 10 :** మండల పరిధిలోని తిరుపతి గ్రామంలో కొలువైన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి హుండీల ఆదాయాన్ని దేవాదాయ ధర్మాదాయ, రెవెన్యూ, పోలీస్ అధికారుల సమక్షంలో మంగళవారం లెక్కించినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. 97 రోజులు కాలానికి హుండీల ద్వారా రూ. 25,19,389, అలాగే అన్నదాన హుండీ ద్వారా రూ. 6,80,636, మొత్తం రూ. 32,00025 /- ఆదాయం సమకూరిందని తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ, కాకినాడ డివిజనల్ ఇనస్పెక్టర్ వి. ఫణింద్ర కుమార్, పెద్దాపురం గ్రూప్ టెంపుల్స్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. జగదేశ్వరరావు, ధర్మకర్తలు మండలి చైర్మన్ మొయిళ్ళ సంధ్య, ధర్మకర్తలు వంక మహేష్, జట్ల రాంబాబు, లక్కరాజు రామకృష్ణ, తిరుపతి గ్రామ సర్పంచ్ మెయిళ్ళ కృష్ణమూర్తి, తుని, అనపర్తి గ్రామాల శ్రీవారి సేవకులు, దేవస్థానం అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (కాంద్రకోట) హరిబాబు, నాని, తదితరులు పాల్గొన్నారు.ద

## 489 మంది అర్హులైన జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్లు జారీ

జర్నలిజం పేరిట అనైతిక ధోరణులను సహించం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ, పెన్ పవర్,ఫిబ్రవరి 10:**కాకినాడ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ రెండవ విడత సమావేశం మంగళవారం ఉదయం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధ్యక్షతన నిర్వహించబడింది.ఈ సమావేశంలో 20262027 ద్వైవార్షిక కాలానికి అక్రిడిటేషన్ల కోసం మీడియా సంస్థలు, వారి ప్రతినిధుల నుంచి అందిన 311 దరఖాస్తులను ఆంధ్రప్రదేశ్ మీడియా అక్రిడిటేషన్ నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన 252 మందికి అక్రిడిటేషన్లు మంజూరు చేశారు. అర్హత పత్రాలు సమర్పించని 59 దరఖాస్తులను డిఫర్ చేశారు.గత నెల 29న జరిగిన తొలి సమావేశంలో 237 మందికి అక్రిడిటేషన్లు మంజూరు కాగా, రెండవ సమావేశంలో మరో 252 మందికి ఆమోదం లభించడంతో ఇప్పటివరకు మొత్తం 489 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. త్వరలోనే అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, సమాజ సంక్షేమం కోసం జర్నలిస్టులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన కోరారు. అలాగే, కొంతమంది జర్నలిస్టులు ప్రతికూల వార్తలు ప్రచురిస్తామని అన్నవరం దేవస్థానం, సంక్షేమ హాస్టళ్ల అధికారులను ఫోన్ ద్వారా బెదిరించిన ఘటనలు తన దృష్టికి వచ్చాయని తెలిపారు. అక్రమాలు జరిగితే వార్తలుగా ప్రచురించాలి గానీ, బెదిరింపులకు పాల్పడకూడదని స్పష్టం చేశారు. అటువంటి చర్యలకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జర్నలిస్ట్ సంఘాలు కూడా ఇటువంటి అవాంఛనీయ ధోరణులను అరికట్టేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో కమిటీ మెంబర్ కన్వీనర్, డీఐపీఆర్ఓ ఆర్.వి.ఎస్. రామచంద్ర రావు, ఎక్స్ఆఫిషియో సభ్యులు, డీఆర్ఓ టి.తిప్పేనాయక్‌తో పాటు కమిటీ సభ్యులు శివన్నారాయణ రెడ్డి, వి.ఎం.ఎన్. లక్ష్మణ్, జి.శోభన్ బాబు,వి.నవీన్ రాజ్ , వి.సాయినాథ్, కె.శ్రీనివాసరావు, టి.పల్లవరాజు, ఎస్.త్రిమూర్తులు, యం.కామేశ్వరరావు, పి.రాంబాబు, ఎన్.కె.దుర్రానీ, సిహెచ్.రాజారమేష్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అల్ డిజి టెక్ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

రాష్ట్ర వ్యాప్తంగా 3003 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక




**కాకినాడ పెన్ పవర్, ఫిబ్రవరి 10:** ప్రముఖ గ్లోబల్ డిజిటల్ బిజినెస్ సొల్యూషన్స్ సంస్థ అల్ డిజి టెక్ నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల విద్యార్థులు విశేష ప్రతిభను కనబరిచి రాష్ట్ర వ్యాప్తంగా 3003 మంది డిగ్రీ విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలిపారు.విద్యతో పాటు క్రమశిక్షణ, నాణ్యమైన శిక్షణకు ప్రాధాన్యం ఇస్తున్న ఆదిత్య విద్యాసంస్థలు మరోసారి తమ అకడమిక్ బలాన్ని నిరూపించు కున్నాయని ఆయన పేర్కొన్నారు. గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందిన సంస్థ నిర్వహించిన ఈ ప్లేస్‌మెంట్ కార్యక్రమంలో ఆదిత్య విద్యార్థులు విజయవంతంగా నిలవడం ఎంతో సంతోషకరమన్నారు.విద్యార్థుల్లో టెక్నికల్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించే విధంగా కళాశాలలు అందిస్తున్న శిక్షణే ఈ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. డిగ్రీ సిలబస్‌కు అనుసంధానంగా క్యాంపస్ రిక్రూట్‌మెంట్ శిక్షణ, కంపెనీ-బేస్డ్ ట్రైనింగ్ అందిస్తున్నామని వివరించారు. విద్యార్థులను ఉద్యోగావకాశాలకు సంపూర్ణంగా సిద్ధం చేయడమే లక్ష్యంగా కళాశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఎంపికైన విద్యార్థులకు ఆకర్షణీయమైన వేతన ప్యాకేజీతో పాటు సంస్థలో వేగంగా ఎదగడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ ఎన్. సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు, ప్రిన్సిపాల్స్, ప్లేస్‌మెంట్ కో-ఆర్డినేటర్లు హృదయ పూర్వకంగా అభినందించారు.

# లింగంపర్తి పి.ఎ.సి.ఎస్. లో అవకతవకలపై దర్యాప్తు.

**ఏలేశ్వరం, పెన్ పవర్, ఫిబ్రవరి 10 :** మండల పరిధి లింగంపర్తి గ్రామంలో పిఎసిఎస్ లో అవకతవకలు జరిగాయి అన్న ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు మంగళవారం దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు మండల వ్యవసాయ అధికారి ఎం.వి. రాజేష్ లింగంపర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎంఏఓ రాజేష్ మాట్లాడుతూ లింగంపర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరవుల స్టాక్ పాయింట్ లో తనిఖీ చేసి,రికార్డు నిర్వహణ సరిగా లేనందున, ఈపీఓఎస్ స్టాక్ రిజిస్టర్ నందు స్టాక్స్ వ్యత్యాసం ఉండటం వలన 4,09,159 రూపాయలు విలువ గల ఎరువుల స్టాక్ ని 15 రోజులు అమ్మకాలు నిలుపదల చేయమని ఆదేశించడం జరిగింది అన్నారు.జగ్గంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదేశానుసారం సీఈఓ కు షోకాస్ నోటీసు ద్వారా సంజాయిషీ కోరడం జరిగిందని అన్నారు.



## జనసైనికుడుని పలకరించిన తుమ్మలపల్లి రమేష్.



**కిర్లంపూడి, పెన్ పవర్ ఫిబ్రవరి10:**జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం తామరాడ గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త పప్పల సతీష్ కుమార్ ను జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పలకరించారు. సతీష్ ఇటీవల ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న తుమ్మలపల్లి రమేష్ , సతీష్ ఇంటికి వెళ్లి పలకరించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తామరాడ ఎంపీటీసీ గోకేడ రాజా, తామరాడ జనసేన పార్టీ అధ్యక్షులు సుంకర రాజు, కాయల మణికంఠ, గోకేడ ప్రసాద్, మాదారపు వీరబాబు, బర్రె వికాస్, వంశీ తదితరులు పాల్గొన్నారు.ద


## యు టి ఎఫ్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎంపీపీ గొల్లపల్లి.



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఫిబ్రవరి 10:** యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ముద్రించిన పోస్టర్ ను ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి ఆవిష్కరించారు.యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిద్దాం, ఊరి బడిని కాపాడుదాం అనే నినాదంతో ప్రచురించిన పోస్టర్లను స్థానిక యుటిఎఫ్ఫు ఆధ్వర్యంలో ఏలేశ్వరం ఎంపీపీ కార్యాలయంలో పోస్టర్ ను ఎంపీపీ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు, నాణ్యమైన విద్యా బోధన, అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు నియమించడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాలు నిండిన బాలబాలికులను ప్రభుత్వ బడిలో చేర్పించాలని అన్నారు. ఈ విషయమే విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టిన యుటిఎఫ్ సంఘాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల లక్ష్మణరావు, కొప్పుల బాబ్జి, ఎంపీడీవో సిహెచ్ రవికుమార్ వర్మ, ఎంఈఓ బి. అబ్బాయి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జట్ల సోమరాజు, మండల యూనిట్ నాయకులు ఆదివిష్ణు, గణపతి రావు, రాజశేఖర్, రవి, దొర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉమా రామలింగేశ్వర స్వామి ఆయంలో మహాశివరాత్రికి భారీ ఏర్పాట్లు.







**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, ఫిబ్రవరి 10:**మండల కేంద్రమైన ప్రత్తిపాడులో 143 సంవత్సరాల చరిత్ర కలిగిన ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రికి ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.కాకినాడ జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రాలైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి,బెండపూడి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానాల కంటే ముందుగా స్వయంభూగా 143 సంవత్సరాల క్రితం వెలసిన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం మహా శివరాత్రి వేడుకలకు ముస్తాబవుతుంది.సరైన దారి మార్గం,కనీస వసతులు లేక మరుగునపడ్డ ఈ పురాతన దేవాలయానికి శివయ్య ఆజ్ఞ ఏమో తెలియదు కానీ బిజెపి నాయకులు రాజా వత్సవాయి కింగ్ బాబు రాజు,సింగిలిదేవి సత్తిరాజు,కార్మిక నాయకులు పత్రి రమణ,కాంగ్రెస్ నాయకులు ధరణాలకోట శ్రీను,రిటైర్డ్ ఎంఈఓ ముక్కు సుబ్రహ్మణ్యం,డాక్టర్ బేతా ఈశ్వరరావులు కలిసి వారి సొంత నిధులతో ఆలయ జీర్ణోద్ధరణకు నడుం బిగించారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 15 న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం మెట్ల మార్గం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అభిషేకాలు,రాత్రికి జాగారం,విశేష పూజలకి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఈ పురాతన దేవాలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని,తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సహకారంతో శ్రీవాణి ట్రస్ట్ నిధులతో ఆలయాన్ని అభివృద్ధి పరచడడానికి అభివృద్ధి కమిటీ సభ్యులు కలవడం జరిగిందని,నిధుల మంజూరుకు తప్పక కృషి చేస్తానని ఎమ్మెల్యే సత్యప్రభ హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలియజేసారు.తమ సొంత నిధులతో కూడా త్వరలోనే ఈ పురాతన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామివారి ఆలయానికి గతంలో మాదిరిగా పూర్వవైభవం తీసుకొస్తామన్నారు.ఈ 143 ఏళ్ల చరిత్ర కలిగిన దేవాలయాన్ని ప్రతి ఒక్కరూ సందర్శించి పూర్వవైభవం తీసుకురావాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## పెద్దిపాలెంలో డ్వాక్రా మహిళలకు పోషకాహార కిట్లు అందజేత.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్,ఫిబ్రవరి 10:**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలో సెర్ఫ్, వ్యవసాయ శాఖ,రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు పౌష్టికాహారం కిట్లు అందజేశారు.ఈ కార్యక్రమానికి పిడి శ్రీనివాసరావు,డిపిఎం,హెచ్ డి రాయ్,మండల వ్యవసాయశాఖ అధికారిణి జోకా అమృత తదితరులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కందులు,మినుములు,రాగులు, పెసలు,కొర్రలు,బెల్లం,ఆయిల్ తదితర పోషకాలు అందించే రూ.1200 విలువచేసే పప్పు దినుసులను 60 మంది మహిళలకు అందజేశారు.నగదును నాలుగు వాయిదాలలో 300 రూపాయలు చొప్పున తిరిగి చెల్లించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు, ఏలేశ్వరం ఏపీఎంలు జి శ్రీనివాసరావు,బి శ్రీనివాసరావు మండల కోఆర్డినేటర్ వర్మ,ప్రకృతి వ్యవసాయ డిపిఎం ఏలియజర్, సిసి సత్యప్రసాద్,పకృతి వ్యవసాయ సిబ్బంది,ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ శివశంకర్ కు డాక్టరేట్



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 10;**మండల కేంద్రమైన ఆలమూరులో నున్న సామాజిక ఆరోగ్య కేంద్రం(ప్రభుత్వ ఆస్పత్రి) (సీహెచ్సీ) ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎం.శివశంకర్ కు ఆస్తమా, ఎలర్జీ విభాగంలో కోర్సును పూర్తి చేసి ప్రతిష్టాత్మక డాక్టరేట్ అవార్డును అందుకున్నారు. దేశంలో ప్రఖ్యాతి గాంచిన తమిళనాడు రాష్ట్రంలోని వెల్లూర్ లోనున్న క్రిస్టియన్ మెడికల్ కళాశాలలో ఆస్తమా, ఎలర్జీ విభాగంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున దూర విద్యా విధానంలో ఈ కోర్సును పూర్తి చేశారు. దీంతో ఇటీవల వెల్లూర్ లో జరిగిన అవార్డుల ప్రధానంలో డాక్టరేట్ ను స్వీకరించి వైద్య వృత్తిలో మరో శిఖరానికి చేరుకున్నారు. ఈ కోర్సును పూర్తి చేయడం ద్వారా శరీరంలో వివిధ భాగాల్లో సంభవించే ఎలర్జీ వంటి రుగ్మతలకు పరిపూర్ణంగా చికిత్సను అందించేందుకు అవకాశం ఏర్పడిందని డాక్టర్ శివశంకర్ మంగళవారం స్థానిక విలేకరులకు తెలిపారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామివారి పాంచాహ్నిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు కుటుంబ సభ్యులు.




స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించిన బ్రహ్మోత్సవ కమిటీ

**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 10;**చింతలూరు శ్రీదేవీ,భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి పాంచాహ్నిక బ్రహ్మోత్సవాల్లో నాలుగవ రోజైన మంగళవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సతీమణి కమలారాణి,యువ నాయకులు సందీప్ దంపతులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దర్శనానంతరం వారిని స్వామి వారి శేషవస్త్రాలతో గోపరంధామం గోశాల అన్నదానం ట్రస్ట్ నిర్వాహకులు అల్లంరాజు శివకుమార భరణి, బ్రహ్మోత్సవ నిర్వాహక బృందం ఘనంగా సత్కరించారు. మూడు సంవత్సరాలుగా జరుగుతున్న ఈ బ్రహ్మోత్సవాల్లో ఐదు రోజుల పాటు భక్తులకు అవసరమైన పాలు, పెరుగు, మజ్జిగ చలివేంద్రం నిర్వహణ, మంచినీరు అందిస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావుగారు, వారి కుటుంబ సభ్యులకు బ్రహ్మోత్సవ కమిటీ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం డైరెక్టర్ సలాది నాగేశ్వరరావు, అల్లంరాజు రామకృష్ణమూర్తి, గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు వైట్ల గంగరాజు, వైట్ల శేషబాబు, దండంగి మమత రామారావు, ద్విభాష్యం విస్సుపండు,గన్ని వెంకట్రావు భక్త బృందం పాల్గొన్నారు.

## కోనసీమ తిరుమల వాడపల్లిలో ఘనంగా జ్యోతి స్వరూపార్చన కోటి దీపోత్సవం







**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి 10** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి దివ్యక్షేత్రంలో శ్రీభూసమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధానంలో శ్రీ గోవిందమాల రజతోత్సవం సందర్భంగా జ్యోతి స్వరూపార్చన, కోటి దీపోత్సవం, మహా పుష్పయాగం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ మైలవరపు శ్రీనివాసరావు గారు "శ్రీ వేంకటేశ్వర వైభవం" అనే అంశంపై ప్రవచనం చేయగా భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కోటి దీపోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దీపాలు వెలిగించి స్వామివారికి భక్తిపూర్వకంగా సేవలందించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరావు, ధర్మకర్తల మండలి సభ్యులు కాస చాముండేశ్వరి, తమ్మన సాయిప్రసాద్, మసకపల్లి త్రిమూర్తులు, సిస్ట సూర్యకుటుంబరావు, ఏపుగంటి విజయకుమారి, లొల్ల గ్రామ సర్పంచ్ కాయల జగన్నాధం, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హనుమద్ వాహనంపై శ్రీరామునిగా శ్రీనివాసుడు

బ్రహ్మోత్సవాల నాల్గవరోజు ఘనంగా మాఘ మాస వ్రతం



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 10;**చింతలూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి తృతీయ పాంచాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం అధ్యయనోత్సవం, చూర్ణోత్సవం, మాఘ మాస వ్రతం, సంవత్సరోత్సవం, భ్రమణోత్సవం నిర్వహించారు. వాహన సేవలో భాగంగా స్వామివారు హనుమద్ వాహనంపై ధనుర్బాణాలు ఎక్కుపెట్టిన శ్రీరామునిగా దర్శనమిచ్చారు. స్వామివారి దివ్య రూపాన్ని తిలకించి భక్తులు ఆనందపరవశులయ్యారు. శ్రీరామ భక్త హనుమాన్ కి జై, జై శ్రీరామ్, గోవిందనామస్మరణలతో వాహన సేవ వైభవంగా సాగింది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# థామస్ ఎడిసన్ ఆవిష్కరణల వెనక తల్లి పాత్ర

నూతన ప్రఖ్యాత శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ (1847, ఫిబ్రవరి 11, 1931 అక్టోబర్ 18) జీవితంలో ఎన్నో ఆవిష్కరణలు గావించాడు. ఆయన అసమాన కృషి వెనక కన్న తల్లి పాత్ర గురించి తెలిస్తే ఆశ్చర్యం కలుగమానదు. ఎడిసన్ బాల్యంలో ఆయన తల్లి నిజాన్ని దాచి, ముద్దుల కుమారునికి ఇచ్చిన స్ఫూర్తి ఆయనకు తెలియ కుండానే ప్రపంచంలో ఒక గొప్ప శాస్త్రవేత్తను చేయడానికి ఉపకరిం చింది. ఎడిసన్ పాఠశాల నుండి ఒక రోజు ఇంటికి వచ్చి, తనకు స్కూల్లో ఇచ్చిన ఒక లెటర్ ను తల్లికి ఇచ్చి... దానిని స్కూలు లో తనకు ఇచ్చారని, తల్లికి ఇమ్మనన్నారని చెప్పి, దానిలో ఏముందో చదవి వినిపించ మన్నాడు. తల్లి ఆ లెటర్‌ను తెరిచి, చదువుతూ కళ్ళ నీళ్ళ పర్యంత మయింది. తన కుమారుడిని అక్కున చేర్చుకొని ఏడ్చింది. విషయం అర్థం కాని థామస్.. లెటర్ లో ఏముందని అడిగాడు. ఆమె ఆ లెటర్‌ను పట్టుకుని బిగ్గరగా చదువుతూ... "మీ కుమారుడు ఒక జీనియస్, అద్భుతమైన తెలివి తేటలు కలిగినవాడు , అయితే మేము ఇటువంటి కుర్రాడికి మా స్కూలులో చదువు చెప్పలేము, ఇక్కడ థామస్‌కు చదువు చెప్పడానికి సరైన ఉపాధ్యాయులు లేక పోవడమే దానికి కారణం. అందుకే థామస్‌కు మీరు ఇంట్లోనే చదువు చెప్పండి" అని రాశారు అంటూ ఆమె చదివి చెప్పింది.నాటి నుండి థామస్ ఇంట్లోనే తన తల్లి వద్ద చదువుకోగా... తల్లి థామస్ చదవుపై అపార శ్రద్ధ పెట్టి ఒక గొప్ప మేధావిగా తీర్చిదిద్దింది. అలా తల్లి ప్రోత్సాహం, మార్గదర్శకత్వంలో స్వయం కృషితో థామస్ ఎడిసన్ ప్రపంచంలోనే గొప్ప ఆవిష్కర్తగా రూపు దిద్దు కున్నాడు. మానవ జాతిని ప్రభావితం చేసిన విద్యుత్ బల్బు, ఫోనోగ్రాఫ్ లాంటి అనేక ఉపకరణాలను రూపొందించిన ఒక గొప్ప శాస్త్రవేత్తగా చరిత్రలో మిగిలాడు. థామస్ ఎడిసన్ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేక రైళ్ళలో న్యూస్ పేపర్లు, స్వీట్లు అమ్మేవాడు. అతి చిన్న వయస్సు లోనే టెలిగ్రాఫ్ నమూనా యంత్రాన్ని తయారు చేశాడు. 1861లో ఎడిసన్ "గ్రాంట్ ట్రంక్ హెరాల్డ్" అనే సాధారణ న్యూస్ పేపర్ నడిపాడు. 1862 లో ఎడిసన్ ఒక స్టేషను మాస్టర్ బిడ్డను ప్రమాదం నుంచి రక్షించి ప్రతిఫలంగా ఆయన వద్ద నుంచి టెలీగ్రఫీని నేర్చు కున్నాడు...తన టెలిగ్రాఫ్ పరికరాన్ని పరిస్థితుల కారణంగా విధిలేక అమ్ముకున్నాడు. 1878 లో ఎలక్ట్రిక్ బల్బ్ ను 1877 లో ఫోనోగ్రాఫ్ ను, 1887-1889 మధ్య లో టైప్ రైటర్, ఎలక్ట్రిక్ పెన్, గ్రామ ఫోన్, మోషన్ పిక్చర్ కెమేరా, తదితర ఎన్నింటినో ఆయన ఆవిష్కరించాడు. అక్టోబరు 18 1931న మరణించాడు. థామస్ పేరు ప్రతిష్టలు గడుస్తున్న సమయంలోనే ఆయన తల్లి మరణించింది. ఒకరోజు థామస్ తన ఇంట్లోని పాత వస్తువులు తొలగించే పనిలో.. బీరువాలో ఒక లెటర్ కనిపించింది. అది తాను పాఠశాలలో చదువుకుంటున్న రోజుల్లో ఉపాధ్యాయులు తనకు ఇచ్చిన లెటర్ గా గుర్తించాడు.ఆ లెటర్‌ద

చదివిన థామస్ ఒక్కసారిగా షాక్‌కు గురైనాడు. ఇంతకీ ఆ లెటర్‌లో ఏముం దంటే 'మీ కుమారుడు థామస్ మానసికంగా చాలా బలహీనుడు. ఇలాంటి కుర్రాడికి మా స్కూలులో చదువు చెప్పలేం. దయచేసి మీ అబ్బాయికి మీ ఇంట్లోనే చదువు నేర్పండి' అని వుంది. ఈ లెటర్ చదవగానే థామస్ కన్నీళ్లు ఆపుకోలేక పోయాడు. అప్పుడు థామస్‌కు.. తన తల్లి పడిన ఆవేదన, తనను మేధావి గా తీర్చి దిద్దడానికి ఆమె చేసిన కృషి, పడిన కష్టం గురించి స్పష్టమైంది. తన తల్లి గనుక ఆ లెటర్‌లో ఉన్నది ఉన్నట్లు చదివి ఉంటే... తన బలహీనత తెలిసిపోయి, తాను ఇన్ని ఆవిష్కర ణలు చేసే అవకాశమే ఉండేది కాదని అనుకుంటూ ఉద్వేగ భరితంగా, ఎడిసన్ తన డైరీలో వెంటనే... 'థామస్ ఎడిసన్ ఒక మానసిక వికలాంగుడైన అబ్బాయి. అతడిని మాతృమూర్తి ఈ శతాబ్దానికే మేధావిగా మార్చింది" అని రాసుకున్నాడు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## మొదట మున్సిపాలిటీ, తరువాత పంచాయతీ ఎన్నికలు..

**విజయవాడ, ఫిబ్రవరి 10, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేస్తోంది. మార్చి 9వ తేదీన మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఇప్పటికే రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీకాలం ముగియ వస్తుండటంతో, సకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ సిద్ధమవుతోంది. కొత్త ఓటర్ల జాబితా తయారు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని నోటిఫికేషన్లు జారీ చేశారు.ఏపీలో మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం వచ్చే నెల 17తో ముగియనుంది. మరోవైపు గ్రామ పంచాయతీలో పదవీకాలం ఏప్రిల్ 2న ముగియనుంది. మున్సిపల్ పోరుకు సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే జిల్లాల వారీగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. 2026 జనవరి 1వ తేదీని ప్రామాణికంగా తీసుకుని కొత్త ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఎస్ఈసీ ఆదేశించింది. మార్చి 9న ఫోటోలతో కూడిన తుది ఓటర్ల జాబితాను ప్రచురించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఏపీలో మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థలు (మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు) ఉన్నాయి. వీటిలో మెజారిటీ స్థానాలకు ఈ విడతలో ఎన్నికలు జరగనున్నాయి. 13,351 పంచాయతీలలో ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాట్లు మొదలు కానున్నాయి. ఇప్పటికే వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియపై అధికారులు చర్యలు చేపడుతున్నారు. మున్సిపల్ ఎన్నికల ఓటర్ జాబితాకు నోటిఫికేషన్ రావడమంటే ఎన్నికల నగరాలో తొలి ఘట్టం అని తెలిసిందే. స్థానిక సంస్థల నోటిఫికేషన్ తేదీపై స్పష్టత రావడంతో ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ, వైసీపీ రాజకీయ సమీకరణాలు మొదలుపెడతాయి.

## నైరాశ్యంలో వైసీపీ నేతలు

**నెల్లూరు ఫిబ్రవరి 10, పెన్ పవర్:** 2024 ఎన్నికల అనంతరం ఇప్పటి వరకు వైసీపీ లో స్పష్టమైన ఉత్సాహం కనిపించలేదు. నెక్స్ట్ ఎన్నికలకు ఇంకా సమయం ఉందని భావించిన చాలా మంది నేతలు, ఇప్పుడే ఎందుకు బహిరంగంగా కదలాలన్న ఆలోచనలోనే ఉండిపోయారు. మరికొందరు మాత్రం పార్టీ కార్యక్రమాలకంటే తమ వ్యక్తిగత ఇమేజ్ పెంచుకోవడమే సరిపోతుందన్న భావనతో ముందుకు సాగారు. అందుకే గత 19 నెలలుగా పార్టీ పిలుపునిచ్చిన ఉద్యమాలు, నిరసనలకు పెద్దగా స్పందన కనిపించలేదు. పూర్తిగా దూరంగా కూడా ఉండకుండా, ప్రజల్లోకి వెళ్లినట్టు వెళ్లి, కార్యక్రమాలు జరిగాయన్న ముద్ర వేసినట్టే వ్యవహారం సాగింది. ఈ పరిస్థితిపై పార్టీ అధినేత జగన్ పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. నేతల్లో చురుకుదనం రావాలని, ప్రజల మధ్య కలివిడిగా ఉండాలని సూచనలు చేశారు. అయినా ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. అయితే ఇటీవల జరిగిన రెండు పరిణామాలు మాత్రం పార్టీ వాతావరణాన్ని పూర్తిగా మార్చేశాయి. ఒక్కసారిగా నేతలంతా ఏకం కావడం మొదలైంది. ఉత్తరాంధ్ర నుంచి సీమ వరకు వైసీపీ శ్రేణుల్లో కదలిక పెరిగింది.అంబటి రాంబాబు (, జోగి రమేష్ ఇళ్లపై దాడులు జరగడం ఈ మార్పుకు ప్రధాన కారణంగా మారింది. ఈ ఘటనలను పార్టీ నేతలు తేలిగ్గా తీసుకోలేదు. ఇది కేవలం వ్యక్తిగత అంశం కాదని, తమ రాజకీయ స్వరాన్ని అణిచివేసే ప్రయత్నంగా భావించారు. ముఖ్యంగా కాపు, బీసీ వర్గాలను ఏకం చేయడం, పార్టీ వాయిస్‌ను గట్టిగా వినిపించడం అవసరమని నాయకత్వం భావించింది. అందుకే ఈ అంశాలను భుజాన వేసుకుని, ప్రజల్లోకి వెళ్లేందుకు నేతలు సిద్ధమవుతున్నారు.గతాన్ని పరిశీలిస్తే, ఇలాంటి పరిస్థితి ఒకప్పుడు టీడీపీలో కూడా కనిపించింది. 2019 నుంచి 2021 మధ్య ఆ పార్టీలోనూ నైరాశ్య వాతావరణం నెలకొంది. సమావేశాలు పెట్టినా పెద్దగా స్పందన రాలేదు. అయితే నందిగామ )లో చంద్రబాబు నాయుడు పై రాళ్ల దాడి, పార్టీ కార్యాలయంపై దాడులు జరిగిన తర్వాత పరిస్థితి మారింది. అప్పటివరకు వెనుకంజలో ఉన్న నేతలు ఒక్కసారిగా ముందుకు వచ్చారు. పార్టీని, నాయకుడిని కాపాడుకోవాలన్న భావన వారిని ఏకం చేసింది.ఇప్పుడు అదే తరహా సమీకరణ వైసీపీలో జరుగుతోందన్న చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. నేతలు వ్యక్తిగతంగా కాకుండా, సమష్టిగా పార్టీ కోసం నిలబడాలన్న భావన బలపడుతోంది. ఈ కదలిక ఎన్నికల వరకు ఎంతవరకు కొనసాగుతుంది, పార్టీకి ఎంత మేలు చేస్తుందన్నది కాలమే నిర్ణయించాలి. అయితే ప్రస్తుతం మాత్రం వైసీపీలో కనిపిస్తున్న ఐక్యత రాజకీయంగా కీలక సంకేతంగా మారిందని చెప్పాలి.

## ఏపీలో మరో అండర్‌పాస్

**నెల్లూరు, ఫిబ్రవరి 10, పెన్ పవర్:** ఏపీలో మరో అండర్‌పాస్ నిర్మాణం దిశగా కీలక ముందడుగు పడింది. నెల్లూరులో కీలకమైన అండర్‌పాస్ నిర్మాణానికి భూసేకరణ చేపట్టారు. ఇప్పటికే ఈ అండర్‌పాస్ నిర్మాణం కోసం రూ.115 కోట్లు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే అధికారులు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి అన్ని కుదిరితే ఏప్రిల్ నెలలో పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు. నెల్లూరుకు ఈ అండర్‌పాస్ కీలకంగా మారనుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సాయంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల్ని వేగవంతం చేసింది. రోడ్లు, రైల్వే లైన్లు, ఫ్లై ఓవర్లు, ఆర్వోబీలు, అండర్‌పాస్‌లు.. ఇలా ఎన్నో పనులు చేపడుతోంది. తాజాగా నెల్లూరు దగ్గర రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్ పెడుతూ అండర్ పాస్ నిర్మాణానికి సిద్ధమైంది. నెల్లూరు సమీపంలోని చింతారెడ్డిపాళెం వెళ్లే జంక్షన్‌లో అండర్‌పాస్ నిర్మాణం చేయనున్నారు. ఈ అండర్ పాస్‌ను ఏకంగా ఆరు వరుసలుగా నిర్మించనున్నారు. వాస్తవానికి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును గతేడాది నవంబరులో మంజూరు చేసింది. అంతేకాదు టెండర్ల ప్రక్రియను పూర్తి చేయగా.. ప్రస్తుతం భూసేకరణ చేపట్టారు. ఈ పనులు శరవేగంగా పూర్తిచేసి.. ఏప్రిల్ మొదటి వారంలో పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ఈ అండర్‌పాస్ పనుల్ని పర్యవేక్షిస్తున్నారు.ఈ అండర్‌పాస్ కోసం మొత్తం రూ.115.27 కోట్లు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే అండర్‌పాస్ నిర్మాణానికి 3.57 ఎకరాలు భూమిని సేకరించాలని నిర్ణయించారు. ఈ నిధుల్లో రూ.22 కోట్లు భూసేకరణ కోసం కేటాయించారు. ఈ అండర్‌పాస్ కోసం భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి.. వెంటనే అధికారులు పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. అన్నీ కుదిరితే ఈ ఏడాది ఏప్రిల్ నెలలో అండర్‌సాస్ పనులు ప్రారంభించి.. దాదాపు 15 నెలల్లో పూర్తి చేయిస్తామని చెబుతున్నారు అధికారులు. అందుకే భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తున్నారు అధికారులు.ఈ అండర్‌పాస్‌ను చింతారెడ్డిపాళేనికి వెళ్లే మార్గంలో నిర్మిస్తున్నారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీ జంక్షన్ నుంచి హరనాథపురం చివర కలిసే కృష్ణపట్నం రోడ్డు దగ్గర దాబా వరకు పనులు చేపట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ అండర్‌పాస్ ప్రస్తుతం సుమారు 2.12 కి.మీ. పొడవుతో ఉంది. ఇప్పుడు ఉన్న నాలుగు లైన్ల రోడ్డు స్థానంలో ఆరు వరుసల అండర్ పాస్ వచ్చేలా ప్లాన్ చేశారు. ఈ అండర్‌పాస్ అందుబాటులోకి వస్తే రోడ్డు ప్రమాదాలు నియంత్రించొచ్చని.. ట్రాఫిక్ ఫ్రీ జర్నీ చేయొచ్చు అంటున్నారు. మొత్తం మీద నెల్లూరు నగరానికి మరో అండర్‌పాస్ రాబోతోంది.

## 21నియోజకవర్గాల్లో అభివృద్ధి సూపర్ గ్రేడింగ్ లు ఇచ్చిన ప్రభుత్వం

**విజయవాడ, ఫిబ్రవరి 10, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన నియోజకవర్గాల పనితీరు సూచీలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పరుగులు పెడుతోంది. వివిధ అభివృద్ధి ,సంక్షేమ సూచికల ఆధారంగా 175 నియోజకవర్గాల ర్యాంకింగ్స్ ఇచ్చింది. ప్రభుత్వం నిర్దేశించిన వివిధ అభివృద్ధి సూచికలు , సంక్షేమ పథకాల అమలు, ప్రజల సంతృప్తిని ప్రాతిపదికగా తీసుకుని ప్రకటించిన ఈ ర్యాంకుల్లో మెజారిటీ నియోజకవర్గాలు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాయి. మొత్తం 175 నియోజకవర్గాల్లో 21 నియోజకవర్గాలు ఏ ప్లస్ (ఊ+) గ్రేడ్ సాధించగా, 153 నియోజకవర్గాలు ఏ గ్రేడ్ దక్కించుకున్నాయి. కేవలం ఒకే ఒక నియోజకవర్గం బి గ్రేడ్‌కు పరిమితం కావడం గమనార్హం. వీటిలో 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన 13 నియోజకవర్గాలు రాష్ట్రానికి రోల్ మోడల్స్‌గా నిలిచాయి. రాష్ట్రంలోనే 93 శాతం మార్కులతో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నది విజయవాడ పశ్చిమ నియోజకవర్గం. ఎమ్మెల్యే సుజనా చౌదరి మార్క్ అభివృద్ధికి నిదర్శనంగా నిలిచింది. ఇక్కడ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యలు, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, పారిశుద్ధ్య నిర్వహణలో సాధించిన పురోగతి ఈ ర్యాంకు సాధనలో కీలక పాత్ర పోషించాయి. క్షేత్రస్థాయిలో ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడం , విద్యా, వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో సుజనా చౌదరి చూపిన చొరవ ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెట్టింది.రెండవ స్థానంలో నిలిచిన గాజువాకకు 92 మార్కులు వచ్చాయి. నియోజకవర్గం పారిశ్రామికాభివృద్ధి , స్థానిక మౌలిక వసతుల కల్పనలో ఆదర్శంగా నిలిచింది. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలోని కాలుష్య నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడం మరియు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టారు. అలాగే, మూడవ స్థానాన్ని దక్కించుకున్న కాకినాడ నగర నియోజకవర్గం స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల అమలులోనూ, పారదర్శకమైన ప్రజా పంపిణీ వ్యవస్థలోనూ మేటిగా నిలిచింది. డిజిటల్ గవర్నెన్స్‌ను ప్రజలకు చేరువ చేయడంలో ఈ నియోజకవర్గ ప్రజాప్రతినిధుల కృషి స్పష్టంగా కనిపిస్తోంది.అలాగే నాలుగవ స్థానంలో నిలిచిన విజయవాడ తూర్పు నియోజకవర్గం కూడా పారిశుద్ధ్యం, పౌర సేవలలో అద్భుతమైన స్కోరును సాధించింది.

ఈ ర్యాంకింగ్స్ కేవలం అంకెలకు పరిమితం కాకుండా, ఎమ్మెల్యేల మధ్య ఆరోగ్యకరమైన పోటీని పెంచడానికి దోహదపడుతున్నాయి. ప్రతి రూపాయి ప్రజల కోసమే ఖర్చు కావాలన్న ప్రభుత్వ సంకల్పం, ఈ ఫలితాల ద్వారా క్షేత్రస్థాయిలో ప్రతిబింబిస్తోంది. ఏ ప్లస్ నియోజకవర్గాల స్ఫూర్తితో మిగిలిన ప్రాంతాల్లో కూడా పాలనను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## రాజ్యసభ రేసు... మా కో సీటు కావాలంటూ వినతులు



**విజయవాడ, ఫిబ్రవరి 10, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇప్పుడు 'రాజ్యసభ సీట్ల' చుట్టూ తిరుగుతున్నాయి. వచ్చే జూన్ నెలలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాల కోసం అధికార కూటమిలో ఇప్పటి నుంచే సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. శాసనసభలో కూటమికి ఉన్న తిరుగులేని బలంతో ఈ నాలుగు స్థానాలు ఏకగ్రీవం కావడం ఖాయమని తేలిపోవడంతో, ఆ సీట్లను దక్కించుకునేందుకు ఆశావహుల సంఖ్య భారీగా పెరిగింది.ప్రస్తుత అంచనాల ప్రకారం, మొత్తం 4 స్థానాల్లో తెలుగుదేశం పార్టీ రెండు, బీజేపీ ఒకటి, జనసేన ఒక స్థానాన్ని పంచుకునే అవకాశం కనిపిస్తోంది. తమకు ఖచ్చితంగా ఒక స్థానం కేటాయించాలని పవన్ కల్యాణ్ పట్టుబడుతున్నారు. ఇప్పటికే ఆయన ఢిల్లీ వెళ్లి కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పోషించినందున, తమ పార్టీకి పెద్దల సభలో ప్రాతినిధ్యం ఉండాలని జనసేన గట్టిగా కోరుతోంది.జనసేన కోటాలో సీటు దక్కితే, ప్రముఖ పారిశ్రామికవేత్త లింగమనేని రమేశ్ పేరు దాదాపు ఖరారైనట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. పార్టీకి ఆయన అందిస్తున్న సహకారం, పవన్ కల్యాణ్‌తో ఉన్న సాన్నిహిత్యం ఆయనకు ప్లస్ కానున్నాయి. టీడీపీతో సత్సంబంధాలు రమేశ్ కు కలిసొచ్చే అంశంఇక టీడీపీకి దక్కే రెండు స్థానాల కోసం పార్టీ సీనియర్ల మధ్య గట్టి పోటీ నెలకొంది. మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, దేవినేని ఉమా మహేశ్వర రావు, పార్టీ విధేయుడు కంభంపాటి రామ్మోహన్ రావు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుత సభ్యుడు సానా సతీశ్ తన పదవిని రెన్యూవల్ చేసుకోవాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. సామాజిక సమీకరణాలు, పార్టీ అవసరాల దృష్ట్యా చంద్రబాబు ఎవరిని ఎంపిక చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.బీజేపీకి దక్కే ఒక స్థానం విషయంలో అత్యంత ఆశ్చర్యకరమైన చర్చ జరుగుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉండి ఆ పార్టీ నుంచి బయటికొచ్చిన విజయసాయి రెడ్డి, అనూహ్యంగా బీజేపీ తరపున రాజ్యసభకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారనే వార్తలు రాజకీయ వర్గాలను షేక్ చేస్తున్నాయి. ఆయన ఇప్పటికే ఎంపీ పదవికి రాజీనామా చేయడం, బీజేపీ పెద్దలతో టచ్‌లోకి వెళ్లడం ఈ ఊహాగానాలకు బలాన్ని చేకూరుస్తోంది. ఇటీవలే తాను జూన్ నుంచి రాజకీయాల్లో యాక్టివ్ అవుతానని ప్రకటించడంతో రాజ్యసభ సీటు ఊహాగానాలు నిజమేనేమో అనిపిస్తోంది. అయితే, బీజేపీ అధిష్టానం స్థానిక నేతలకు ఇస్తుందా లేక బయటి వ్యక్తులను ప్రోత్సహిస్తుందా అనేది సస్పెన్స్‌గా మారింది.కూటమిలోని మూడు పార్టీల మధ్య ఎక్కడా అసంతృప్తి రాకుండా, సమన్యాయం ప్రాతిపదికన సీట్ల పంపకం ఉండాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. జూన్ నాటికి ఈ సమీకరణాలు మరిన్ని మలుపులు తిరిగే అవకాశం ఉంది. ఏది ఏమైనా, ఈసారి ఏపీ రాజ్యసభ ఎన్నికలు కేవలం అభ్యర్థుల ఎంపిక మాత్రమే కాదు.. కూటమి పార్టీల మధ్య సమన్వయానికి, భవిష్యత్తు రాజకీయ వ్యూహాలకు ఒక పరీక్షగా నిలవనున్నాయి.

## ఆల్ ఇన్ వన్ స్మార్ట్ కార్డులు



**ఏలూరు, ఫిబ్రవరి 10, పెన్ పవర్:** పాలనలో సరికొత్త సంస్కరణలు తీసుకువస్తున్న ఏపీ ప్రభుత్వం మరో సరికొత్త ఆలోచన చేస్తోంది. రాష్ట్రంలోని కోటీ 40 లక్షల కుటుంబాలకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు అందించాలని నిర్ణయించింది. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కింద ఈ కార్డులను అందించనున్నారు. సోమవారం రోజున జరిగిన సమీక్షా సమావేశంలో స్మార్ట్ ఫ్యామిలీ కార్డులపై అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. జూన్ నాటికి రాష్ట్రంలో స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు పౌరసేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించేందుకు చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా పాలనాపరంగా పలు సంస్కరణలు తీసుకువస్తోంది. ఈ క్రమంలోనే పాలనలో టెక్నాలజీ వినియోగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే స్మార్ట్ రేషన్ కార్డులు అందించిన ఏపీ ప్రభుత్వం.. ఇప్పుడు మరో స్మార్ట్ ఆలోచన చేస్తోంది. రాష్ట్రంలోని కోటీ 40 లక్షల కుటుంబాలకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు అందించాలని ఆలోచన చేస్తోంది. ఫ్యామిలీ కార్డు బెనిఫిట్ సిస్టమ్ ద్వారా వచ్చే జూన్ కల్లా రాష్ట్రంలోని కుటుంబాలకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు పంపిణీ చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.సంజీవని ప్రాజెక్టు, జనాభా నిర్వహణ, పౌష్టికాహారం వంటి అంశాలపై సీఎం చంద్రబాబు నాయుడు సోమవారం రోజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సంజీవని ప్రాజెక్టు కింద జులై నాటికి రాష్ట్రంలోని 66 లక్షల హైరిస్క్ కేసులకు హెల్త్ స్క్రీనింగ్ చేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ క్రమంలోనే ఫ్యామిలీ బెనిఫిట్ కార్డుల గురించి చంద్రబాబు చర్చించారు. జూన్ నాటికి రాష్ట్రంలోని కుటుంబాలకు వీటిని పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరోవైపు వచ్చే సంవత్సరానికి ఏపీని ఎయిడ్స్ రహిత రాష్ట్రంగా ప్రకటిస్తామని చంద్రబాబు తెలిపారు.మరోవైపు ఈ ఏడాది జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డులను ప్రభుత్వం

రాష్ట్ర ప్రజలకు పంపిణీ చేయనుంది. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కింద ఈ కార్డులను అందిస్తారు. ప్రతీ కుటుంబాన్ని ఓ యూనిట్ కింద పరిగణిస్తారు. స్మార్ట్ ఫ్యామిలీ కార్డుల మీద ప్రత్యేకంగా ఓ క్యూఆర్ కోడ్ ముద్రిస్తారు. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే ఆ కుటుంబం సమాచారం, వారికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలు, పీ4 అంశాలు వంటివి తెలిసేలా ఈ కార్డులను డిజైన్ చేయనున్నారు.అలాగే ఈ కార్డుల సాయంతో రేషన్ కార్డు సేవలు, ఉపకార వేతనాలు, కులధ్రువీకరణ పత్రాలు, పింఛన్ల వివరాలు, వ్యాక్సినేషన్ వంటి వివరాలను ట్రాక్ చేసేలా ప్రణాళికలు రచిస్తున్నారు. స్మార్ట్ ఫ్యామిలీ కార్డులలో కుటుంబం మొత్తం వివరాలు ఉండటంతో.. సంక్షేమ పథకాల అమలు సమయంలో అర్హులకు లబ్ధి చేకూరనుంది. అలాగే పౌరసేవలు వేగంగా అందుబాటులోకి వస్తాయి. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన వెంటనే కుటుంబం మొత్తం సమాచారం ఉండటంతో పత్రాలను మోసుకెళ్లాల్సిన అవసరం ఉండదు.

# వరల్డ్ కప్ రికార్డు నెలకొల్పిన న్యూజిలాండ్ ఓపెనర్లు

**యూఏఈపై 10 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ ఘన విజయం**
**ప్రపంచకప్ చరిత్రలోనే రికార్డు ఓపెనింగ్ భాగస్వామ్యం నమోదు**
**విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో చెలరేగిన ఓపెనర్లు టిమ్ సీఫెర్ట్, ఫిన్ అలెన్**
**తొలుత బ్యాటింగ్ చేసి 173 పరుగులు చేసిన యూఏఈ**
**15.2 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా ఛేదించిన కివీస్**



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ తమ జైత్రయాత్రను కొనసాగించింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా మంగళవారం జరిగిన గ్రూప్–సి మ్యాచ్‌లో, యూఏఈపై 10 వికెట్ల తేడాతో రికార్డు విజయాన్ని నమోదు చేసింది. కివీస్ ఓపెనర్లు టిమ్ సీఫెర్ట్, ఫిన్ అలెన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగి, టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పి చరిత్ర సృష్టించారు. ఈ విజయంతో చెన్నైలో ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ గెలిచిన కివీస్, గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచింది.యూఏఈ నిర్దేశించిన 174 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ కేవలం 15.2 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా ఛేదించింది. ఆరంభం నుంచే యూఏఈ బౌలర్లపై విరుచుకుపడిన సీఫెర్ట్ (42 బంతుల్లో 89 నాటౌట్), అలెన్ (50 బంతుల్లో 84 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. తొలి 6 ఓవర్ల పవర్‌ప్లేలోనే 78 పరుగులు రాబట్టి మ్యాచ్‌ను పూర్తిగా ఏకపక్షం చేసేశారు. ఈ క్రమంలో వీరిద్దరూ అజేయంగా 175 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి కొత్త ప్రపంచ రికార్డు సృష్టించారు.అంతకుముందు, యూఏఈ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో యూఏఈకి ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. కెప్టెన్ మహమ్మద్ వసీం (66 నాటౌట్), అలిషాన్ షరాఫు (55) అర్ధశతకాలతో రాణించారు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 107 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. కివీస్ బౌలర్లలో మాట్ హెన్రీ రెండు వికెట్లు తీయగా, మిచెల్ శాంట్నర్ ఒక వికెట్ పడగొట్టాడు.ఈ విజయంతో న్యూజిలాండ్ గ్రూప్–సిలో తన రెండో విజయాన్ని నమోదు చేయగా, యూఏఈ ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ ఓటమిపాలైంది.

# షాడ్లీ వాన్ షాల్క్‌విక్.. అదరగొడుతున్న USA బౌలర్.. ఒకే ఓవర్‌శ్రీలో పాక్‌శ్రీను కోలుకోలేని దెబ్బ కొట్టాడు !





**హైదరాబాద్ పెన్ పవర్:** ఖూూ బౌలర్ షాడ్లీ వాన్ షాల్క్‌విక్ పాకిస్తాన్‌శ్రీతో జరిగిన మ్యాచ్‌శ్రీలోనూ అదరగొట్టాడు. ఒకే ఓవర్‌శ్రీలో రెండు వికెట్లు పడగొట్టి అప్పటి దాకా దూకుడుగా ఆడుతున్న పాక్‌శ్రీను దెబ్బ కొట్టాడు. రెండు సిక్సులు, ఒక ఫోర్ కొట్టి స్కోర్ బోర్డును పరుగులు పెట్టిస్తున్న సయీమ్ అయూబ్ వికెట్ తీశాడు. అదే ఓవర్‌ఎలో పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా వికెట్ కూడా తీసి పాక్‌శ్రీకు చుక్కలు చూపించాడు. ఈ రెండు వికెట్లు తీసిన సమయానికి షాల్క్‌విక్ 2 ఓవర్లు బౌలింగ్ చేసి 8 పరుగులు మాత్రమే ఇచ్చాడు. టీమిండియాను బెంబేలెత్తించిన బౌలర్ కూడా షాల్క్‌విక్ కావడం గమనార్హం. సౌతాఫ్రికా సంతతికి చెందిన అమెరికా బౌలర్ షాడ్లీ వాన్ షాల్క్‌విక్ అద్భుత స్పెల్‌తో ఇండియా బ్యాటింగ్ నడ్డి విరిచాడు. ఆరో ఓవర్లో ఏకంగా మూడు వికెట్లు పడగొట్టి ఇండియాకు షాకిచ్చాడు. రెండో బాల్‌కు ఇషాన్ అనవసర షాట్‌కు ప్రయత్నించి ఔటయ్యాడు. ఓ షాట్ పిచ్ బాల్‌తో తిలక్‌ను బోల్తా కొట్టించిన షాడ్లీ వాన్ తర్వాతి బాల్‌కే స్లో బౌన్సర్‌తో మరో హిట్టర్ శివం దూబె (0)ను డకౌట్ చేశాడు. దాంతో పవర్ ప్లేను ఇండియా 46/4తో ముగించింది. పేరున్న హిట్టర్లంతా తడబడిన వేళ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ముందుండి నడిపించడంతో టీ20 వరల్డ్ కప్‌లో ఇండియా శుభారంభం చేసిన సంగతి తెలిసిందే. గ్రూప్ఎ మ్యాచ్‌లో టీమిండియా 29 రన్స్ తేడాతో అమెరికాను ఓడించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్‌కు వచ్చిన ఇండియా 20 ఓవర్లలో 161/9 స్కోరు చేసింది. కెప్టెన్ సూర్య (84 నాటౌట్)కు తోడు తిలక్ వర్మ (25), ఇషాన్ కిషన్ (20) ఫర్వాలేదనిపించారు. అమెరికా బౌలర్లలో షాడ్లీ వాన్ షాల్క్‌విక్ (4/25) సత్తా చాటాడు. ఛేజింగ్‌లో యూఎస్ టీమ్ 20 ఓవర్లలో 132/8 స్కోరు చేసి ఓడింది.

# ఇది ఐసీసీకి భారీ విజయం: పాక్ యూటర్న్‌పై బీసీసీఐ ఫస్ట్ రియాక్షన్





**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్‌లో ఇండియాతో మ్యాచ్ ఆడే విషయంలో పాకిస్తాన్ యూటర్న్ తీసుకున్న సంగతి తెలిసిందే. బంగ్లాకు మద్దతుగా టీ20 వరల్డ్ కప్‌లో భారత్‌తో మ్యాచ్‌ను బాయ్ కాట్ చేస్తామన్న పాక్.. ఐసీసీ చర్చలు జరపడంతో దారిలోకి వచ్చింది. బాయ్ కాట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని ఇండియాతో మ్యాచ్ ఆడేందుకు అంగీకరించింది. దీంతో ఇండియా, పాక్ మ్యాచ్‌పై నెలకొన్న నీలినీడలు తొలగిపోయాయి.

తాజాగా ఈ అంశంపై బీసీసీఐ స్పందించింది. షెడ్యూల్ ప్రకారం పాకిస్తాన్ మ్యాచ్ ఆడేందుకు ఒప్పుకోవడం సంతోషంగా ఉందని పేర్కొంది. ఇది ఐసీసీ సాధించిన భారీ విజయమని బీసీసీఐ అభివర్ణించింది. ఈ మేరకు బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా మీడియాతో మాట్లాడుతూ.. ఐసీసీ, పీసీబీ, బీసీబీ మధ్య జరిగిన చర్చల ఫలితం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

వ్యక్తిగత అంశాలను పక్కనబెట్టి క్రికెట్‌కు ప్రాధాన్యత ఇవ్వడానికి ఇది మంచి పరిష్కారమని అన్నారు. ఈ ఇష్యూపై ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించి యధావిధిగా మ్యాచ్ జరిగేలా కృషి చేసిన ఐసీసీకి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. పాకిస్తాన్‌ను చర్చల పట్టికలోకి తీసుకువచ్చి 2026, ఫిబ్రవరి 15న షెడ్యూల్ ప్రకారం ఇండియా, పాక్ మ్యాచ్ జరిగేలా చేయడం ఐసీసీ సాధించిన అతి పెద్ద విజయమని ప్రశంసించారు. ఫిబ్రవరి 15న కొలంబోలో ఇండియా, పాక్ మ్యాచ్ యధావిధిగా జరుగుతుందని.. ఇది క్రికెట్ ప్రియులందరికీ శుభవార్త అని అన్నారు. షెడ్యూల్ ప్రకారం మ్యాచులు జరగనుండటంతో ఇండియా, శ్రీలంక వేదికలుగా జరుగుతోన్న ఈ వరల్డ్ కప్ గ్రాండ్ సక్సెస్ అవుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# 'ఓ రోమియో' కోసం తమన్నా, విక్రాంత్ మాస్సే త్యాగం!



మంగళ మ్యాజిక్ కోసం అభిమానులకు ఆశికా రంగనాథ్ కృతజ్ఞతలు తెలిపారు

ముంబయి అండర్ వరల్డ్ డాన్‌ల రియల్ స్టోరీస్‌లతో రూపొందిన బుక్ –మాఫియా క్వీన్స్ ఆఫ్ ముంబయి–. దీని ఆధారంగా ఇప్పటికే సంజయ్ లీలా భన్సాలీ –గంగుబాయి కతియావాడి–ని రూపొందించిన సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. మరోసారి ఇదే బుక్‌ని ఆధారం చేసుకుని విశాల్ భరద్వాజ్ మరో గ్యాంగ్‌స్టర్ స్టోరీని తెరపైకి తీసుకొస్తున్నారు అదే –ఓ రోమియో–. షాహీద్ కపూర్ హీరోగా నటించాడు. –యానిమల్– ఫేమ్ త్రిప్తి దిమ్రీ హీరోయిన్. ఫిబ్రవరి 13న భారీ స్థాయిలో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీలోని కీలక పాత్రల్లో విలక్షణ నటుడు నానా పటేకర్, తమన్నా, దిషా పటానీ, అవినాష్ తివారీ, ఫరీదా జలాల్ నటిస్తున్నారు. మరో కీలక అతిథి పాత్రలో –12వ్త ఫెయిల్– ఫేమ్ విక్రాంత్ మాస్సే నటిస్తున్నాడు. ముంబయి అండర్ వరల్డ్ డాన్ ఉస్తారాగా షాహీద్ కపూర్ నటించగా, అతని ప్రేయసి అఫ్‌షాగా త్రిప్తి దిమ్రీ నటించింది. ఇటీవల ఉస్తారా కుమార్తె అభ్యంతరాలు చెప్పడం, కోర్టును ఆశ్రయించడంతో వివాదంలో చిక్కుకున్న ఈ సినిమా ఎట్టకేలకు అన్ని అడ్డంకుల్ని అధిగమించి ఫైనల్‌గా రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ ట్రైలర్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. తొలి సారి దర్శకుడు విశాల్ భరద్వాజ్ రా అండ్ రస్టిక్ కంటెంట్‌తో చేసిన ఈ మూవీ ఇప్పటికే



చాక్లెట్ లేదా ఎస్ప్రెస్సో? సాక్షి మాలిక్ యొక్క సిజ్లింగ్ మిర్రర్ మూమెంట్





బాలీవుడ్ ట్రేడ్ వర్గాలతో పాటు మేకర్స్‌లోనూ హాట్ టాపిక్‌గా మారింది. ఇదిలా ఉంటే సినిమా రిలీజ్‌కి సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఇప్పటికే మేకర్స్ ప్రయోషన్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ మూవీలో నటించిన తమన్నా, విక్రాంత్ మాస్సేలకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయం నెట్టింట ట్రెండ్ అవుతోంది. ఈ మూవీలో తమన్నా కీలక పాత్రలో నటిస్తుండగా, విక్రాంత్ మాస్సే కీలక అతిథి పాత్రలో కనిపించనున్నాడు.

అయితే ఈ క్యారెక్టర్ల కోసం ఈ ఇద్దరు స్టార్స్ ఓ త్యాగం చేశారట. ఈ విషయాన్ని దర్శకుడు విశాల్ భరద్వాజ్ స్వయంగా సినిమా ప్రమోషన్స్‌లో వెల్లడించడం గమనార్హం. ఇంతకీ విషయం ఏంటంటే ఈ మూవీలో నటించడానికి తమన్నా, విక్రాంత్ మాస్సే ఎలాంటి రెమ్యునరేషన్ తీసుకోలేదట. డైరెక్టర్ విశాల్ భరద్వాజ్, నిర్మాత సాజిద్ నదియావాలాపై ఉన్న నమ్మకంతో ఎలాంటి పారితోషికం తీసుకోలేదట. రెమ్యూనరేషన్‌లకు మాత్రం ప్రియారిటీ ఇచ్చే బాలీవుడ్‌లో తమన్నా, విక్రాంత్ మాస్సే –ఓ రోమియో– కోసం ఎలాంటి పారితోషికం తీసుకోకుండా నటించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ మూవీలో తమన్నా రబియాగా, దిషా పటానీ జూలీగా కనిపించనున్నారు. విక్రాంత్ మాస్సే మాత్రం ఓ ప్రత్యేక అథిగా క్యారెక్టర్‌లో మెరవనున్నాడు. గతంలో విశాల్ భరద్వాజ్‌కు చేసిన ప్రామిస్ కారణగానే తను పారితోషికం తీసుకోలేదని చెబుతున్నారు. ఇక తమన్నా ఈ మూవీ కోసం 12 రోజులు కేటాయించిందట. స్టోరీతో తనది కీ రోల్ కావడం, తక్కువ టైమ్ మాత్రమే ఉండటం, మంచి ఇంపాక్ట్ కలిగించే క్యారెక్టర్ కావడం, విశాల్‌భరద్వాజ్ సినిమా కావడం వల్లే తమన్నా కూడా పారితోషికం తీసుకోలేదట.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 4-79, Revenue Colony, Tammireddy Palem, Kottapeta Editor : Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A3664 , e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965